**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10-06-2018.**

# మైనర్ బాలిక అదృశ్యం కేసును- 24 గంటల్లో ఛేదించి తల్లి దండ్రులకు అప్పగించిన విజయవాడ పోలీసులు

భవానీపురం ప్రాంతంలో నివసిస్తున్న ఇంటర్ చదివిన మైనర్ బాలిక(16), ది. 7. 06. 2018న మధ్యాహ్నం సమయంలో ఇంటినుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. తల్లి దండ్రులు ఆమె గురించి చుట్టు ప్రక్కల విచారించి, ఆచూకీ లభ్యం కాకపోవడంతో భవానీపురం పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న భవానీపురం పోలీసులు వెంటనే రెండు బృందాలుగా ఏర్పాటు చేసి మైనర్ బాలిక జాడ కోసం ఆచూకి తీయడం జరిగింది. విచారణ సమయంలో మైనర్ బాలిక ఆమె ఇంటి దగ్గరలో ఉన్న జావిద్ హబీబ్ సెలూన్ నందు పనిచేస్తున్న ఒక కుర్రాడితో సన్నిహితంగా ఉండేదని అతను కూడా కనపడటం లేదని తెలిసినది. అనంతరం సదరు జావిద్ హబీబ్ సెలూన్ యాజమానిని పోలీసు బృందం విచారించడం జరిగింది. విచారణ సమయంలో ఆ షాపు యజమానికి కర్నాటక ప్రాంతంలోని గుల్‌బర్గాలోని జావిద్ హబీబ్ సెలూన్ నుంచి ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఆ కాల్ సారాంశం ఏమనగా, విజయవాడ షాపు నందు పనిచేస్తున్న కుర్రాడు అక్కడికి వచ్చాడని, పనిలో పెట్టకోమని, అతను ఏట్లాంటి వాడు అని అడగటం జరిగింది. వెంటనే విచారణ అధికారులు ఆ ప్రాంత వివరాలను తీసుకొని అక్కడ పోలీసు అధికారులకు సమాచారం అందించగా, గుల్‌బర్గా పోలీసులు విచాంణ జరిపి ఆ కుర్రాడిని మరియు అతనితో పాటు ఈ కేసులో అదృశ్యమైన బాలికను రక్షించి సురక్షితముగా ఉంచారు. వెంటనే భవానీపురం పోలీస్‌స్టేషన్ నుండి ఏ.ఎస్.ఐ, కానిస్టేబుల్, మరియు మహిళా కానిస్టేబుళ్ళతో కూడిన ఒక బృందం గుల్‌బర్గా వెళ్ళి మైనర్ బాలికను మరియు ఆ బాలికను తీసుకెళ్ళిన యువకుడిని విజయవాడ నగరానికి తీసుకు వచ్చి, మైనర్ బాలికను సురక్షితంగా ఆమె తల్లి దండ్రులకు అప్పజెప్పడం జరిగింది.

మిస్సింగ్ కేసుగా నమోదు చేసి ఈ కేసును తదుపరి కిడ్నాప్‌గా మార్చడం జరిగింది. కిడ్నాప్‌కి బాధ్యుడైన ఆ వ్యక్తిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది.

ఈ కేసులో ఒక మైనర్ బాలిక (16) అదృశ్యం అయిందని సమాచారం అందగానే భవానీపురం పోలీసులు వెంటనే స్పందించి సమాచారం సేకరించి, అతి తక్కువ సమయంలో అదృశ్యమైన మైనర్ బాలిక ఆచూకీ కనిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మైనర్ బాలికను జాడ గుర్తించడంలో కృషిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

--- xx ---